NARAYANA SPECIALITY HOSPITAL



# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 07 / సంచిక : 03 / అక్టోబర్ - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## 'కిడ్నీ' తో సంభాషించండి... సంకేతాలకు స్పందించండి...



**హాలో... మిమ్మల్నే** "కిడ్నీ" అనే నామంతో చిక్కుడు గింజ ఆకారం కలిగి, మానవ శరీరంలో ముఖ్యమైన విధులు నిర్వర్తిస్తూ క్లీన్ &గ్రీన్ కార్యక్రమంలా శుద్ధికి ప్రాధాన్యమిచ్చే నేను నా ఉద్వేగాన్ని మీతో పంచుకోవాలనుకుంటున్నా. ఇంకా చెప్పాలంటే శరీరంలోని మలినాలను విసర్జించే అవయవాలలో ప్రధానమైన దాన్ని... రక్తాన్ని శుద్ధి చేస్తూ, మీ జీవ క్రియల అనంతరం మిగిలిపోయిన యూరియా, యూరిక్ ఆమ్లం వంటి వాటిని వడగడుతూ పనికిరాని వాటిని మూత్రం ద్వారా బయటకు పంపుతా.

**అటువంటి నా గురించి మీరు ఎంతవరకు ఆలోచిస్తున్నారు. నా గురించి ఏ జాగ్రత్తలు తీసుకుంటున్నారు...?**

నేటి ఆధునికత కారణంగా మీ జీవన శైలి మారింది. అందులో భాగంగా ఆహార అలవాట్లు... అపరిశుభ్రత, విటమిన్ల లోపం వంటి ఎన్నో దీనికి ఆజ్యం పోస్తున్నాయి. పిల్లలైనా, పెద్దలైనా చాలా వరకు పై పందాలోనే వెలుతున్నారు. దాన్ని కొంతవరకు మాత్రమే నేను భరించగలను. ఆపై నేను మొండికేస్తే... మీరు అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే నాపై ఓ కన్నేసి వుంచండి. నేను వ్యక్తం చేసే సంకేతాలను గమనిస్తూ... నా పనితీరును మెరుగుపరిచేలా చర్యలు తీసుకోండి.

చాలా మంది అనేక వ్యాపకాలతో నీరు ఎక్కువగా తీసుకోరు. అది చాలా పొరపాటు, జంక్ ఫుడ్‌పై వ్యామోహం, నిల్వపచ్చళ్ళపై మమకారం, సరియైన వ్యాయామంలేక క్రొవ్వులు పేరుకుపోయి ఉబకాయానికి దగ్గరవుతున్నారు. ప్రధానంగా ఉప్పు (సోడియం) వలన మూత్రంలో క్యాల్షియం పెరిగిపోయి నాలో రాళ్ళు ఏర్పడే ప్రమాదం వుంది. వీటన్నింటిని మించి పరిశు భ్రతకు అసలు ప్రాధాన్యమివ్వరు... పోషకాహారాన్ని తీసుకోరు. ఇవన్నీ నాపై ప్రభావం చూపేవే... నా విధులకు ఆటంకం కలిగించేవే. అనంతరం మీ సుధీర్ఘ జీవన కాలాన్ని తగ్గించేవే.

### మేల్కొనండి

ఇవన్నీ దృష్టిలో వుంచుకొనండి సమస్య చిన్నదిగా వున్నప్పుడే నివారణకు వైద్యులను సంప్రదించండి. అప్పుడు నేను నూటికి నూరుశాతం పనిచేస్తా... ఆరోగ్య జీవనాన్ని ప్రసాదిస్తా... మీ అవగాహనకోసం మరింత విపులంగా నా కథవివరించాను... చదవండి.

### కిడ్నీ వ్యాధిని గుర్తించే సంకేతాలు :

ఆకలి లేమి, వాంతులు, ఆయాసం, అలసట, దురదలు, మూత్రం తగ్గిపోవడం, ఒంట్లో నీరు పెరగడం, (కాళ్ల వాపు, కళ్లచుట్టూ వాపు) కిడ్నీ వ్యాధి ఎక్కువైతే గుండె, మెదడు పై ప్రభావం చూపుతాయి. రక్తహీనత, అధిక బీపీలు కలిగి తద్వారా గుండె పెద్దదవుతుంది.

### కిడ్నీ వ్యాధికి కారణాలు :

ఎక్కువ మందిలో షుగర్, బీపీ మూలాన కిడ్నీ ఇబ్బంది వస్తుంది. ప్రతి పది మందిలో ఒకరికి ఏదో రకమైన కిడ్నీ వ్యాధి ఉండే అవకాశముంది. కిడ్నీలో రాళ్లు, మూత్రంలో ప్రోటీన్ పోవడం, యూరిన్ ఇన్ఫెక్షన్, నొప్పి మాత్రలు ఎక్కువ వాడడం, కిడ్నీలలో నీటి తిత్తులు మొదలైనవి కూడా కిడ్నీ వ్యాధిని కలిగించును.

### కిడ్నీ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు :

వ్యాధి తొలి దశలో కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, రక్తంలో క్రియాటినిన్, హీమోగ్లోబిన్, మూత్రంలో ప్రొటీన్, G.F.R (కిడ్నీ వడపోత సామర్థ్యం) పరీక్షలు సరిపోతాయి. తర్వాత దశలో అవసరాన్ని బట్టి మూత్రంలో 24 గం॥లు ప్రొటీన్ లీక్, అల్ట్రాసౌండ్, కిడ్నీ స్కానింగ్, రక్తంలో కాల్షియం, ఫాస్పరస్, యూరిక్ యాసిడ్ పరీక్షలు, డాక్టరు గారి సలహా మేరకు మరికొన్ని పరీక్షలు చేయించుకోవాలి.




డా॥ కె. ప్రవీణ్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్.ఒ.డి.
నెఫ్రాలజీ విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ కె. వరప్రసాద్ రావు
అసోసియేట్ ప్రొఫెసర్
నెఫ్రాలజీ విభాగం
నారాయణ హాస్పిటల్



డా॥ రాఘవేంద్ర
అసిస్టెంట్ ప్రొఫెసర్
నెఫ్రాలజీ విభాగం
నారాయణ హాస్పిటల్




### కిడ్నీలు శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలు :

జీవితాంతం, 24 గంటలు రక్తాన్ని శుభ్రపరుస్తుంటాయి. రోజుకు సుమారు 180 లీటర్ల రక్తాన్ని వడబోసి, దానిలో 2 నుండి 2.5 లీటర్లను మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. రక్తంలోని వ్యర్థ పదార్థాలను (యూరియా, క్రియాటినిన్) మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. శరీరానికి అవసరమైన సోడియం, పొటాషియం వంటి పదార్థాలను సమతుల్యంగా ఉంచుతాయి. రక్తం తయారీకి అవసరమయ్యే హార్మోను

*మిగతా... 2లో*

## వ్యాధిమూలాలను గుర్తిస్తుంది పెద్ద ముప్పుల నుండి తప్పిస్తుంది... FD20 క్లారిటీ క్యాథలాబ్



నారాయణ హాస్పిటల్ గుండె వ్యాధుల చికిత్సా విభాగం ప్రత్యేకత ఏమిటంటే 24×7 పేషంట్ హార్ట్ ఎటాక్‌తో వచ్చినపుడు గుండె వ్యాధుల నిపుణులు పేషంట్‌ను చూసి త్వరితగతిన క్యాథ్‌లాబ్‌కు తీసుకుని వెళ్లి స్టంట్ వేయడం జరుగుతుంది. దీనిని వైద్య పరిభాషలో ప్రైమరీ PCI అంటారు. దీని వలన మంచి ఫలితాలను సాధించవచ్చు. ఈ సదుపాయం నారాయణ హాస్పిటల్ లో అందుబాటులో ఉంది. అలాగే అత్యాధునికమైన FD20 క్లారిటీ క్యాథలాబ్ దక్షిణ భారతదేశంలోనే, నారాయణ హాస్పిటల్ లో మాత్రమే అందుబాటులో ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే డైనమిక్ కరొనరీ రోడ్ మ్యాప్ (DCR) టెక్నాలజీ ఆంధ్ర రాష్ట్రంలోనే మొట్టమొదటగా నారాయణ హాస్పిటల్ లో అందుబాటులో ఉంది. ఈ టెక్నాలజీ వలన గుండె కు సంబంధించిన ఎలాంటి ప్రొసీజర్ అయినా కాంట్రాస్ట్ (ప్రొసీజర్ చేయడానికి ఉపయోగించే మందు) తక్కువ మోతాదులో వాడొచ్చు. దీని వలన కిడ్నీ సమస్యలను చాలా వరకు మనం నివారించవచ్చు. దీనితోపాటు ఈ క్యాథలాబ్ ఎక్కువ క్లారిటీ కలిగి ఉండడం వలన కాళ్లు, చేతులు, మెడ, మెదడు రక్తనాళాలకు సంబంధించిన సమస్యలకు స్టంట్‌లు వేసి మంచి ఫలితాలను పొందవచ్చు. అతి తక్కువ రేడియేషన్ మరియు ప్రత్యేక డిజిటల్ ఇమేజ్ క్వాలిటీ ద్వారా గుండె వ్యాధులతోపాటు న్యూరో, అంకాలజి, వ్యాస్కులర్ చికిత్సలు చేసుకునే వీలు ఈ క్యాథలాబ్ లో ఉంది. అలాగే చికిత్సలు అందించేటప్పుడు ఇచ్చే కాంట్రాస్ట్ ఇంజక్షన్ కూడా చాలా తక్కువ పరిమాణంలో ఇవ్వడం ద్వారా రోగులకు ఎలాంటి ఇతర దుష్ప్రభావము ఉండదు. ఇంకా ఈ క్యాథలాబ్ వెజల్ నావిగేటర్ తదితర సౌకర్యముల వలన చికిత్సలలో మరింత నాణ్యత ఉంటుంది.

2వ పేజీలో... యూరాలజి సదస్సు యాంత్రిక విజయం
3వ పేజీలో... గుండెవ్యాధులు, ఇన్‌ఫెక్షన్ తెలుసుకుందాం..
4వ పేజీలో... జెయింట్ బ్రెయిన్ ట్యూమర్
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# "కిడ్నీ"తో సంభాషించండి...

మొదటి పేజీ తరువాయి

కిడ్నీలలో తయారౌతుంది. ఎముకల బలానికి అవసరమైన విటమిన్–డి ను కిడ్నీయే తయారుచేస్తుంది. బీపీ కంట్రోల్‌లో ఉండే హార్మోను కిడ్నీలలో తయారౌతుంది. రక్తములో యూరిక్ శాతం పెరగకుండా కాపాడుతుంది.

**High Risk Group (వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ ఉన్న వాళ్ళు) :**

షుగర్ జబ్బు ఉన్న వాళ్ళు, కుటుంబంలో గానీ, సమీప బంధువులలో గానీ కిడ్నీ జబ్బు ఉన్న వాళ్ళు, తరచూ మూత్రం ఇన్ఫెక్షన్లతో బాధపడే వాళ్ళు, గర్భంతో ఉన్నపుడు బీపీ ఎక్కువ ఉన్న వాళ్ళు, పసితనంలో వచ్చిన కిడ్నీ జబ్బులకు సరైన వైద్యం చేయించు కోని వాళ్ళు. ఊబకాయున్నలు (ఎక్కువ లావు ఉండే వాళ్ళు), నొప్పి మాత్రలు, నాటుమందులు ఎక్కువ వాడేవారు, కిడ్నీలలో రాళ్లతో బాధపడేవారు, 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారు.

**కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ఆహారము:**

మూత్రపిండముల వ్యాధుల నియంత్రణలో ఆహారము ప్రధాన పాత్ర పోషిస్తుంది. డయాలసిస్ చేయించుకొను పేషంట్లకు తగు మోతాదులో మాంసకృత్తులు, ఉప్పు, పొటాషియం, పిండి పదార్థాలు మరియు ద్రవ పదార్థములు, ఏ విధమైన ఆహారము తీసుకొనవలయునో విచారించి అడిగి తీసుకొనవలయును.

**1. ద్రవ పదార్థములు :** వైద్యుడు నిర్ణయించిన మోతాదులో మాత్రమే ద్రవ పదార్థములు తీసుకొనుట ఎంతో అవసరం. అవసరము మించి ద్రవ పదార్థములు తీసుకున్న యెడల అవి శరీరంలో నిల్వఉండి అధిక రక్తపోటును మరియు ఊపిరితిత్తులలో నీరును నిల్వ ఉంచి అనారోగ్యమును కలుగ జేయును. ప్రతి రెండు డయాలసిస్‌ల మధ్య 1 నుండి 1.5 కిలోల బరువు మాత్రమే పెరగవలయును.

**2. సోడియం (ఉప్పు) :** డాక్టరు గారు నిర్ణయించిన మోతాదులో మాత్రమే ఉప్పు తీసుకొనవలయును. ఎక్కువగా తీసుకొనిన అధిక రక్తపోటు మరియు అధిక దాహము కలుగును. మరీ తక్కువ తీసుకొన్నను బలహీనత, డయాలసిస్ సమయంలో రక్తపోటు తగ్గుట మొదలైనవి సంభవిస్తాయి.

**3. పొటాషియం :** ఈ లవణమును కూడా వైద్యుడు నిర్ధారించిన మోతాదులో మాత్రమే తీసుకొవాలి. పండ్లు, చింతపండు, సుగంధ ద్రవ్యములు, కొబ్బరి మొదలగు వాటి యందు పొటాషియం అధికంగా ఉంటుంది కాబట్టి వాటిని పరిమితిగా తీసుకోవాలి.

**4. పిండి పదార్థములు :** డయాలసిస్ జరిగేటప్పుడు వీటిని తగినంతగా తీసుకొవలయును. లేనిచో బలహీనత, రోగనిరోధకశక్తి తగ్గును, మధుమేహ వ్యాధి కలవారు వీటిని బాగా తక్కువగా డాక్టరు సలహా మేరకు తీసుకొనవలయును.

**తినకూడని పదార్థములు :**

ఉప్పు మరియు ఉప్పు ఎక్కువగా గల పచ్చళ్ళు, అప్పడాలు మొదలగునవి. పచ్చి కూరగాయలు మరియు వాటితో చేసిన పదార్థములు, కొబ్బరి నీరు, కొబ్బరి చట్నీ, పండ్ల రసములు, కూల్‌డ్రింక్స్ మొదలుగునవి, కొవ్వు పదార్థములు, చాక్‌లెట్స్, డబ్బాలలో నిల్వఉంచిన ఆహారపదార్థములు, సాస్‌లు మొదలుగునవి.

## కిడ్నీ వ్యాధులపై అవగాహన కల్పించే ప్రక్రియ

| అపోహలు | వాస్తవాలు |
|---|---|
| కిడ్నీ జబ్బుకు వైద్యం లేదు/నయం కాదు | ఇప్పుడు చాలా రకాల వైద్యాలు/మందులు అందుబాటులో ఉన్నాయి. జబ్బు రాకుండా, జబ్బు వచ్చిన తరువాత ఎక్కువ కాకుండా, పూర్తిగా పాడయిన తరువాత డయాలసిస్, కిడ్నీ మార్పిడి. |
| కిడ్నీ వ్యాధి ఉంటే తప్పకుండా కాళ్ల వాపు వస్తుంది, మూత్రం తగ్గిపోతుంది. | కొన్ని రకాల కిడ్నీ జబ్బులలో వ్యాధి పూర్తిగా ముదిరినా మూత్రం వస్తుంది, కాళ్లు వాపులు ఉండవు. |
| కిడ్నీ వ్యాధి నిర్ధారణకు రక్తంలో క్రియాటినిన్ పరీక్ష చేస్తే సరిపోతుంది. | రక్తంలో క్రియాటినిన్ రెండు కిడ్నీలలో 50 శాతం పైగా పాడయితేనే పెరుగుతుంది. ఇప్పుడు G.F.R., Urine Protein (శుద్ధ) పరీక్ష ద్వారా తొలిదశలోనే గుర్తించవచ్చును. |
| కిడ్నీ వ్యాధి వైద్యం చాలా ఖర్చుతో కూడుకున్నది. | తొలిదశలో నెలకు సుమారు రూ॥500/–, వ్యాధి ఎక్కువైతే నెలకు రూ॥10,000/– పైన అవుతుంది. |

## నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజి విభాగం ప్రత్యేకతలు :

- రెండు తెలుగు రాష్ట్రాలలోనే అతి తక్కువ ఖర్చుతో, అద్భుత ఫలితాలతో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు మరియు పోస్ట్ ఆపరేటివ్ కేర్.
- గుండె వ్యాధితో బాధపడే వారికి, బ్లడ్ డయాలసిస్ సరిపడని వారికి Home డయాలసిస్ (CAPD) Catheter మత్తు లేకుండా అమర్చి డయాలసిస్ కొనసాగించే ఏకైక హాస్పిటల్.
- డయాలసిస్ రోగులకు AV Fistula సరిగా పనిచేయనపుడు Angioplasty Thrombolysis స్టంటింగ్ సదుపాయం.
- Permanent Catheter అమర్చే సదుపాయం.
- అతి తక్కువ ఖర్చుతో కిడ్నీ బయాప్సి, తదనంతర చికిత్సా సదుపాయం.
- చిన్న పిల్లలకు డయాలసిస్, కిడ్నీ మార్పిడి, కిడ్నీ బయాప్సి సదుపాయం.
- చిన్న వయస్సులో వచ్చే బి.పి (Secondary Hypertention) నిర్ధారణ, చికిత్స.
- అత్యాధునిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ మరియు డయాలసిస్ యూనిట్.

యాంత్రిక అద్భుతం

# ముందుగానే పసికట్టొచ్చు

ఇది యాంత్రిక యుగం వ్యాధి నిర్ధారణలో వీటి పాత్ర అమోఘం గతంలో కీలకమైన కేసుల విషయంలో డాక్టర్లు ఎన్నో వ్యయ ప్రయాసలు పడాల్సివచ్చేది. ఇప్పుడు వీటి రాకతో ఎంతో సౌలభ్యం చేకూరింది. ఈ డెక్సా స్కాన్ ఎముకల సమస్యలను విశ్లేషించడంలో సంజీవని



వంటిది. మాంత్రికుని చేతిలో మంత్రదండం ఎలానో నారాయణ హాస్పిటల్‌లో ఉన్న ఈ పరికరం రోగుల పాలిట అద్భుత యంత్రం.

**ఎముకల సాంద్రత మిషన్ (డెక్సా స్కాన్) :**

దీని ద్వారా ఎముకల సాంద్రతను, వాటి నిర్మాణాన్ని ఖచ్చితంగా తెలుసుకొనవచ్చు. వృద్ధాప్యంలో వచ్చే ఎముకల జబ్బు Osteoporosis (డొల్లతనం) వ్యాధిని నిర్ధారించి దాని వలన జరగబోయే పరిణామాలను చెప్పవచ్చు. వెన్నెముకలోని జబ్బులను గుర్తిస్తుంది. పొడవైన కాలి ఎముకలలో ఉండేటువంటి బలహీనమైన వాటిని గూర్చి కూడా విశదంగా తెలుసుకొనవచ్చు. ఎముకలు విరిగినపుడు వాటిని సరిచేయుటకు జరిగే చికిత్సలలో అమర్చేటువంటి ఇంప్లాంట్స్‌ను ఎక్కడ ఖచ్చితంగా బిగించాలి అనేటువంటి భాగాన్ని గుర్తించవచ్చు. ఎముకల సాంద్రతను బట్టి భవిష్యత్తులో వచ్చే ఎముకల ఇబ్బంది గూర్చి, తెలియజేస్తుంది. ఎముక నిలువు, అడ్డుకోత నిర్మాణాన్ని ఖచ్చితంగా తెలుసుకొనవచ్చు. శరీర నిర్మాణంలో ఎముకల బరువు శాతం, కొవ్వు శాతం, ఇతర కండరాల బరువు శాతాన్ని కూడా నిక్కచ్చిగా తెలుసుకొనవచ్చు. చిన్న వయసు నుంచి ఎముకల ఎదుగుదల సక్రమంగా ఉందా లేదా అనేది కూడా నిర్ధారిస్తుంది.

# FD20 క్లారిటీ క్యాథలాబ్ గురించి ప్రముఖుల స్పందన

### అత్యాధునిక సాంకేతిక గలది

ఫిలిప్స్ హై డెఫినిషన్ క్యాథ్‌ల్యాబ్ లో ఎన్నో అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌లు అమర్చబడినవి, ఇందులో ఉండే స్మార్ట్‌మాస్క్ (Smart Mask) టెక్నాలజీ వలన యాంజియోగ్రామ్ చేసి క్లిష్టమైన రక్తనాళాల్లో సులువుగా వెళ్లవచ్చు, తద్వారా స్టెంటింగ్ లేక ఎంబొలైజేషన్ సులభతరం అవుతాయి. ముఖ్యంగా న్యూరో ఇంటర్‌వెన్షన్‌కు సంబంధించి 3D రొటేషనల్ యాంజియోగ్రామ్, Dyna CT వంటి Advanced Software వలన ఆపరేషన్ ముందు యాంజియోగ్రామ్ చేసుకుని సర్జికల్ ప్లానింగ్ చేసుకోవచ్చు. అదేవిధంగా Brain Aneurysms యొక్క Coiling, AVM Embolisation ఆపరేషన్లకు ఈ అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

డా॥ ఎస్. యుగంధర్
ఇంటర్‌వెన్షన్ రేడియాలజిస్ట్,
రేడియాలజి విభాగం

డా॥ ఎన్.ఎ. సాయికిరణ్
అసోసియేట్ ప్రొఫెసర్,
న్యూరోసర్జరీ విభాగం

### వ్యాధి తీవ్రతను స్పష్టంగా గుర్తించొచ్చు...

ఈ FD20 క్యాథ్‌ల్యాబ్ ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ హాస్పిటల్‌లోనే ఉంది. దీని వలన అనేక రకాల కార్డియాక్ ప్రొసీజర్స్ చేయడానికి ఉపయోగపడుతుంది. దీనిలోని స్టంట్ బూస్ట్ వలన స్టంట్ వేసిన తరువాత దాని యొక్క Expansion స్పష్టంగా చూడవచ్చు. ఈ అత్యాధునిక క్యాథ్‌ల్యాబ్‌లో Dynamic Coronary Road Map సదుపాయం వలన అతి తక్కువ కాంట్రాస్ట్ వాడి కిడ్నీ సమస్య (CKD) పేషంట్స్‌కు కూడా గుండె సంబంధిత సమస్యలకు ప్రొసీజర్స్ చేసుకోవచ్చు. అత్యాధునిక IVUS మరియు OCT చేసుకునే సౌలభ్యం కూడా కలదు. 50–70% బ్లాక్ యొక్క తీవ్రతను తెలుసుకునేందుకు FFR / IFR పద్ధతి కూడా అందుబాటులో ఉంది. దీని వలన చాలా మంది రోగులకు బైపాస్ ఆపరేషన్‌కు ప్రత్యామ్నాయంగా స్టంటింగ్ ప్రొసీజర్స్ విజయవంతంగా చేయడం జరుగుతుంది.

**గుండె వ్యాధుల చికిత్సా విభాగం**


డా॥ ఎం. లక్ష్మీ శ్రీనివాస కుమార్
కార్డియాలజిస్ట్

డా॥ కె. వెంకట శివకృష్ణ
కార్డియాలజిస్ట్

డా॥ షేక్. రెడ్డి భాషా, కార్డియాలజిస్ట్

## లేజర్ పద్ధతి ద్వారా... ఒక్కరోజులోనే పురోగతి

# యూరాలజి జాతీయ సదస్సులో వక్తలు



నారాయణ యూరాలజి సూపర్ స్పెషాలిటీ విభాగం నందు ఆ విభాగాధిపతి డా॥ ఎన్.



మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో కిడ్నీ వాపు, కిడ్నీనాళము సన్నబడడం, మూత్రకోశం చిన్నదిగా ఉండడం వంటి సమస్యలపై ఆధునిక చికిత్సా పద్ధతులపై దేశంలోనే పేరుగాంచిన యూరాలజి నిపుణుల పర్యవేక్షణలో జరిగిన జాతీయ సదస్సులో యూరాలజి సమస్యల నివారణ మార్గాలతో ప్రజలను చైతన్యం చేయడం, యూరాలజి సమస్యలకు, కుట్లు, కోతలు, నొప్పి లేకుండా రోగి త్వరగా కోలుకుని తన దినచర్యలు చేసుకునే వీలుగా ఆధునిక చికిత్సలను దృశ్య ప్రదర్శన ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తూ శస్త్రచికిత్స విధానాలను వివరించారు. ఇంత వరకు దేశంలో అమలు కాని ఆధునిక పద్ధతులు ఈ రోజు నుండి దేశ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం విశేషం. దక్షిణ భారతదేశంలో చిన్న పిల్లల యూరాలజి విభాగం కూడా "నారాయణ" లోనే ప్రారంభం కావడం పై సదస్సుకు విచ్చేసిన పలువురు యూరాలజి బృందం హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయస్థాయి వైద్య సేవలను ఆ స్థాయి ప్రమాణాలతో వైద్యసేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన నారాయణ యాజమాన్యాన్ని యూరాలజి నిపుణులు డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి విశేష సేవలను అభినందించారు.

ప్రస్తుత ఆధునిక జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల వలన కిడ్నీలో రాళ్లు వంటి సమస్య సర్వ సాధారణమైపోయింది. గతంలో ఈ సమస్యకు శస్త్రచికిత్సలకు ఎక్కువ సమయం, అధిక ఖర్చు అయ్యేది. ప్రస్తుతం లేజర్ పద్ధతి ద్వారా అందించే ఈ శస్త్రచికిత్సలవలన రోగి ఒక్కరోజులోనే తన దినసరిచర్యను



ప్రారంభించే విధంగా ఆధునిక పద్ధతిని అందుబాటులోకి తేవడం జరిగింది. ఈ మూత్రకోశ, మూత్రాశయ వ్యాధులు పెద్దలకే కాకుండా పురిటి పిల్లలకు కూడా ఆధునిక చికిత్సా విధానాలను ఈ రెండు రోజులపాటు జరిన సదస్సు ద్వారా జాతికి అందించనున్నారు. కోయంబత్తూరు నుంచి విచ్చేసిన డా॥గణేశ్ గోపాలకృష్ణన్, త్రివేంద్రం నుంచి విచ్చేసిన డా॥ శశిధర్, లక్నో నుంచి విచ్చేసిన డా॥ సంజయ్, డా॥ అన్సారి, రాయవేలూరు నుంచి విచ్చేసిన డా॥ సంతోష్ మరియు ఉత్తర భారతదేశం నుంచి విచ్చేసిన డా॥ అనీస్ శ్రీవాత్సవ, డా॥ అరుణ్ చావ్లా, డా॥ రాజీవ్ వంటి అంతర్జాతీయస్థాయిలో నైపుణ్యం గాంచిన యూరాలజి ప్రముఖులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొని అనేక రకములైన ఆధునిక చికిత్సా విధానములు మరియు వ్యాధుల నివారణపై తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తదితర అంశాలపై సవివరంగా వివరించడం జరిగింది. దేశం నలుమూలల నుంచి యూరాలజి నిపుణులు చిన్నపిల్లల వైద్య నిపుణులు, మరెంతో మంది వైద్య ప్రముఖులు 200 మందికి పైగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కళాశాల డీన్ డా॥ సూర్యప్రకాష్ రావు, సీఈవో డా॥ ఎన్. సతీష్ కుమార్, యూరాలజిస్ట్ డా॥ వేదమూర్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌ఫెక్షన్ గురించి అవగాహన



దేహానికి అపకారాన్ని కలుగజేసే సూక్ష్మక్రిములు (వీటిని పాథోజెన్స్ అంటారు) శరీరంలోకి ప్రవేశించినపుడు ఇన్‌ఫెక్షన్ కలుగుతుంది. పాథోజెన్స్‌లో ఈ క్రింది రకాలు ఉంటాయి. బాక్టీరియా, వైరస్, ప్రోటోజోవా, రికెట్సియే, ఫంగస్, పురుగులు మొదలైనవి. ఈ అన్ని రకాల క్రిములు ఒక మనిషి నుంచి మరొక




మనిషికి అనేక మార్గాలు ద్వారా సోకుతూ ఉంటాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి దగ్గినపుడు, తుమ్మినపుడు గాలిలోకి విరజిమ్మబడే తుంపరను అవతలి వ్యక్తి పీల్చడం ద్వారా, ముద్దుపెట్టుకోవడం ద్వారా కొన్ని రకాల క్రిములు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. దోమల ద్వారా ప్రోటోజోవా రకానికి చెందిన ప్లాస్మోడియం అనే మలేరియా క్రిములు ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తాయి. పక్షుల ద్వారా, చిలకల ద్వారా సిట్టాకోసిస్ అనే బాక్టీరియా సోకుతుంది. కలుషితమైన నీరు, ఆహారం, మట్టిలో కొన్ని విష క్రిములుంటాయి. ఇవి నోటి ద్వారా, శరీరం పై ఉండే గాయాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. కొన్ని విష క్రిములు తల్లి ద్వారా గర్భ ధారణ సమయంలోనూ, ప్రసవ సమయంలోనూ బిడ్డకు సోకుతాయి.

❖ **ఇంక్యుబేషన్ పీరియడ్ :** మనకు అపకారాన్ని కలుగజేసే క్రిములు ఒకసారి శరీరంలోకి ప్రవేశించాక అవి తమ ఉత్పత్తిని పెంచుతూ వృద్ధిచెందనారంభిస్తాయి. అయితే అవి శరీరం మీద ప్రభావాన్ని చూపుతూ తమ లక్షణాలను ప్రదర్శించటానికి కొంత సమయం పడుతుంది. క్రిములు శరీరంలోకి ప్రవేశించి లక్షణాలను ప్రదర్శించడం ప్రారంభించే వరకూ ఉండే కాలాన్ని పొదగబడే కాలం లేదా ఇంక్యుబేషన్ పీరియడ్ అని వ్యవహరిస్తారు. ఒక మనిషికి అంటువ్యాధి సోకినపుడు అతని శరీరం ఆ ఇన్‌ఫెక్షన్ మీద పోరాటాన్ని సల్పటానికి తనలో కొన్ని యాంటిబాడీస్‌ను అభివృద్ధి చేసుకుంటుంది. ఆ వ్యాధి తగ్గాక కూడా ఆ యాంటీబాడీస్ అతడి శరీరంలో నిల్వ ఉండి మళ్లీ అలాంటి క్రిమి సోకినపుడు దానిని నివారించగలిగే స్థితిలో ఉండి అతడిలో సహజ నిరోధక శక్తిని తయారు చేస్తాయి. శరీరంలోని వివిధ రకాల రోగాలతో పోరాడే యాంటీబాడీస్ తయారయ్యేట్లు టీకాల ద్వారా శరీరాన్ని కృత్రిమంగా ప్రేరేపిస్తుంటారు డాక్టర్లు.

❖ **టీకాలు లోని సూత్రం :** ఫలానా వ్యాధికి సంబంధించిన పదార్థాన్ని తగు మోతాదులో టీకాలు ద్వారా శరీరంలోకి ప్రవేశపెట్టినపుడు ఆ వ్యాధి ఏర్పడకుండానే ఆ వ్యాధితో పోరాడి గెలవగలిగే యాంటీబాడీస్ శరీరంలో ఉత్పత్తి అవుతాయి. అప్పటి నుంచీ ఆ వ్యక్తిని ఆ వ్యాధి క్రిములు ఏమీ చేయజాలవు. అంటే అతడి శరీరం అప్పటి నుంచి ఆ వ్యాధి క్రిములను నివారించగలిగే స్థితికి చేరుకుంటుదన్నమాట.

❖ **చికిత్స :** అంటువ్యాధులకు వైద్యపరమైన చికిత్స ఆయా వ్యాధికారక క్రిములను బట్టి ఉంటుంది. ఉదాహరణకు డిఫ్తీరియా (కోరింత దగ్గు), గనేరియా, న్యుమోనియా, సిఫిలిస్, క్షయ, టైఫాయిడ్ వంటి బాక్టీరియా కారణంగా ఏర్పడే జబ్బులకు యాంటిబయాటిక్స్ అద్భుతంగా పనిచేస్తాయి. ప్రోటోజోవా క్రిముల వలన ఏర్పడే మలేరియా, ఫంగస్ వలన ఏర్పడే మధురాపుట్, థ్రష్ వంటి జబ్బులకు ఇతర మందులు ఉపయోగపడతాయి.

❖ **లక్షణాలు :** ఆయా వ్యాధులను బట్టి లక్షణాలు ఇలా ఉంటాయి. నీళ్ల విరేచనాలు, జ్వరం, తలనొప్పి, దద్దుర్లు, మొదలైనవి.




**డా॥ విష్ణు అంజన్ నరెడ్డి**
**అసోసియేట్ ప్రొఫెసర్**
**జనరల్ మెడిసిన్ విభాగం**
**నారాయణ హాస్పిటల్**

❖ **నివారణ :** పిల్లలకు అన్ని రకాల టీకాలు వేయించడం, విదేశాలకు వెళ్లేటప్పుడు అక్కడ ప్రబలి ఉండే అంటు వ్యాధుల గురించి డాక్టరును సంప్రదించడం, అంటువ్యాధులు ప్రబలి ఉన్న ప్రాంతంలో ప్రయాణిస్తున్నపుడు అక్కడి ఐస్‌క్రీములు, అపరిశుభ్రమైన నీరు, ఆరిపోయిన లేదా సరిగ్గా ఉడకని ఆహార పదార్థాలు తినకుండా ఉండటం మొదలైన జాగ్రత్తలు పాటించాలి.



# జెయింట్ బ్రెయిన్ ట్యూమర్ తో అపస్మారక స్థితిలో ఉన్న తొమ్మిది సంవత్సరాల చిన్నారికి 12 గంటల పాటు జరిగిన శస్త్రచికిత్స విజయవంతం

నెల్లూరు జిల్లా, బోగోలు ప్రాంతానికి చెందిన 9 సం॥ల శ్యావ్యలత కి కొద్దిరోజులుగా కంటిచూపు మందగిస్తూ, తలనొప్పితో బాధపడుతున్నది. తలనొప్పి తీవ్రమై వాంతులు అవుతూ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన నారాయణ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొచ్చారు. ఎమర్జెన్సీ విభాగంలోని వైద్యులు పాపను పరీక్షించి, న్యూరోసర్జరీ వైద్యులకు సమాచారం ఇవ్వడంతో న్యూరో సర్జన్ల బృందం పాపకు ఎమ్మారై స్కాన్ నిర్వహించగా మెదడులో ఏర్పడిన పెద్ద గడ్డ ((5x44.8x3.7cms, Giant craniopharyngioma)) కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లుగా గుర్తించడం జరిగింది. కంటి చూపుకి సంబంధించిన నరముల (Optic nerves) పైన ఉన్న ఈ గడ్డ (Tumor) వలన తీవ్రమైన ఒత్తిడి కారణంగా కంటి చూపు మందగించినట్లు గుర్తించడం జరిగింది. మెదడులోని ముఖ్యమైన రక్తనాళములు (basilar and internal carotid arteries) మరియు మెదడులోని క్లిష్టమైన ప్రదేశము (hypothalamus) కు దగ్గరగా ఉన్నందున ఈ గడ్డ కు శస్త్రచికిత్స చాలా క్లిష్టమైనదని, వెంటనే శస్త్రచికిత్స నిర్వహించాలని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అందుకు వారు అంగీకరించడంతో, శస్త్రచికిత్స (Pterional craniotomy and near total excision of the tumor) ద్వారా ఈ గడ్డను విజయవంతంగా తొలగించడం జరిగింది. మెదడులోని ముఖ్యమైన రక్తనాళములు, నరముల నుంచి ఈ గడ్డను సురక్షితంగా వేరుచేసి తొలగించుటకు 12 గం॥లకు పైగా సమయం పట్టింది. కుడి కంటి నరముకు (right optic nerve) అతుక్కుని ఉన్న చిన్న భాగం మినహాయించి ఈ గడ్డను పూర్తిగా (Near total excision) తొలగించడం జరిగింది. శస్త్రచికిత్స అనంతరం పాప పూర్తిగా కోలుకుని కంటి చూపు పూర్తిగా మెరుగై, సాధారణ స్థితికి వచ్చింది. ఈ శస్త్రచికిత్స విజయవంతం కావటంలో న్యూరోసర్జరీ డాక్టర్ల బృందం డా॥ అమిత్ అగర్వాల్, డా॥ కిరణ్ కుమార్ మరియు డా॥ అనీల్ సారథ్యంలోని న్యూరో అనస్థీషియా బృందం కృషి ఉంది.







**డా॥ ఎస్.ఎ. సాయి కిరణ్**
అసోసియేట్ ప్రొఫెసర్
న్యూరోసర్జరీ విభాగం
నారాయణ హాస్పిటల్

---

## ఆర్థ్రోస్కోపీ - అద్భుత చికిత్స...

# మోకీళ్ళ కదలికలు సాఫీగా



ఒంగోలు ప్రాంతానికి చెందిన 33 సంవత్సరముల వయస్సు గల వ్యక్తి తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతూ, మోకాలి కదలిక కూడా సరిగా లేకపోవడంతో నారాయణ హాస్పిటల్ లోని కీళ్లు ఎముకల వ్యాధుల చికిత్సా విభాగంలోని జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ల బృందాన్ని సంప్రదించాడు. డాక్టరు ఎం. గణేష్ కుమార్ రెడ్డి గారు అతనిని పరీక్షించగా తాను 10 సంవత్సరముల క్రితం ప్రమాదవశాత్తు పడిపోయానని, అప్పటి నుంచి మోకాలు నొప్పితో బాధపడుతూ, మోకాలి కదలికలు కూడా సరిగా లేక చాలా ఇబ్బంది పడుతున్నానని, చాలా హాస్పిటల్స్‌లో చూపించుకున్నానని అయినా ప్రయోజనం లేదని, తనకు ఎలాగైనా దీని నుంచి ఉపశమనం కల్పించమని డాక్టరు గణేష్ కుమార్ రెడ్డి గారికి తెలిపారు.

డాక్టరు గారు అతనికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, MRI స్కాన్ రిపోర్టును పరిశీలించి, ప్రమాదవశాత్తు అతను పడిపోయిన సమయంలో మోకాలికి తీవ్రగాయం కారణంగా మోకీలు విరిగి చిన్న చిన్న ముక్కలు జాయింట్‌లోకి వెళ్లడం వలన ఈ ఇబ్బంది ఉన్నట్లుగా గుర్తించారు. దీనికి శస్త్రచికిత్స అవసరమని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అందుకు వారు అంగీకరించడంతో ఆర్థ్రోస్కోపి ఆపరేషన్ ద్వారా ఆ ముక్కలను తొలగించి, విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్‌లోని జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ల బృందం డా॥ బిజురవీంద్రన్, డా॥ ఎం. గణేష్ కుమార్‌రెడ్డి, డా॥ బి.ఎల్.ఎస్ కుమార్ బాబు గార్లు మాట్లాడుతూ సాధారణంగా అయితే శస్త్రచికిత్సద్వారా మోకాలి ముందర భాగం నుంచి ముక్కలను తొలగించడం జరుగుతుందని... కానీ ఈ పేషెంటుకు మోకాలి వెనుకభాగం నుండి తీయవలసి వచ్చిందని అందువలన దీనిని అత్యంత ప్రత్యేకమైన ఆర్థ్రోస్కోపి శస్త్రచికిత్సగా పరిగణిస్తున్నామని అన్నారు. నారాయణ హాస్పిటల్ లోని అత్యంత అధునాతన పరికరాల తోపాటు, ఖర్చుతో కూడుకున్న ఇటువంటి సర్జరీలను తక్కువ ఖర్చుతో చేసే వెలసులుబాటు యాజమాన్యం కల్పించడం అభినందనీయమని తెలిపారు.

శస్త్రచికిత్స అనంతరం రోగి మాట్లాడుతూ తాను గత 10 సంవత్సరాలుగా ఈ సమస్యతో చాలా బాధపడ్డానని, నాకు ఈ బాధ నుంచి విముక్తి కలిగించి నందుకు డాక్టర్ల బృందానికి, తక్కువ ఖర్చుకే ఈ ఖరీదైన ఆపరేషన్‌ను నాలాంటి వారికి అందుబాటులో ఉంచిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు.

హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ క్లిష్టమైన శస్త్రచికిత్స లను విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్థోపెడిక్స్ విభాగంలోని జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ల బృందాన్ని ఆయన అభినందించారు. అలాగే అత్యంత అధునాతన పరికరాలను ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం అందిస్తున్న యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



**డా॥ బిజు రవీంద్రన్**
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
కీళ్లు, ఎముకల వ్యాధుల
చికిత్సా విభాగం



**డా॥ బి.ఎల్.ఎస్ కుమార్ బాబు**
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
కీళ్లు, ఎముకల వ్యాధుల
చికిత్సా విభాగం



**డా॥ ఎం. గణేష్ కుమార్ రెడ్డి**
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
కీళ్లు, ఎముకల వ్యాధుల
చికిత్సా విభాగం

ప్రశ్న - సమాధానం

# పరిమితి మించనీయకండి

ప్ర : కొలెస్ట్రాల్ అంటే ఏమిటి, దీని గురించి కొంచెం వివరంగా చెబుతారా ?



డా॥ టి. సునంద
అసోసియేట్ ప్రొఫెసర్
ఎండోక్రైనాలజి విభాగం

జ : మానవ శరీరంలో సహజంగా తయారయ్యే కొవ్వు పదార్ధమే కొలెస్ట్రాల్. కాలేయములో తయారై రక్తప్రసరణలోకి చేరే కొలెస్ట్రాల్ శరీరానికి మేలుచేస్తుంది. ఎన్నో హార్మోన్ల తయారికి సహకరిస్తుంది. అయితే కొలెస్ట్రాల్ మోతాదు మించి తయారైతే గుండెజబ్బులు, గుండెపోటుకు కారణమవుతుంది. మనము తీసుకునే కొన్ని ఆహారపదార్ధాలు కొలెస్ట్రాల్ ఉత్పత్తిని పెంచుతాయి. పాలు, నెయ్యి, వెన్న, కేక్‌లు, పేస్ట్రీలు, జంతు మాంసం ఉత్పత్తుల వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. సముద్రపు జీవులు, పచ్చసొన తీసేసిన గుడ్డు వల్ల అంతగా ప్రమాదం ఉండదు. కొలెస్ట్రాల్ అదుపులో ఉండాలంటే కూరగాయాలు, పండ్లు, ఆహారంలో ప్రధానంగా తీసుకోవాలి, మీగడ తీసిన పాలు, దంపుడు బియ్యము, దంపుడు గోధుమలతో చేసిన పదార్ధములు తినాలి. ఒంట్లో కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించుకోవాలని ప్రయత్నిస్తున్నారా ? ఇప్పటికే వ్యాయామాలు వంటివీ మొదలు పెట్టి ఉంటారు కూడా, అదొక్కటే సరిపోదు. తినే తిండి విషయంలోనూ అదుపు పాటించడం ఎంతో అవసరం. ముఖ్యంగా పెళ్లిళ్ల వంటి శుభకార్యాలకు, విందు వినోదాల పేరిట హోటళ్లకు వెళ్లినపుడు మరీ జాగ్రత్తగా



ఉండాలి. ఒక పక్క నూనెలో వేయించిన పిండి వంటకాలు, మరోపక్క మాంసం వంటి కొవ్వు పదార్ధాలు నోరూరిస్తుంటాయి. ఇలాంటప్పుడు జిహ్వాచాపల్యాన్ని కొద్దిగా పక్కనపెట్టి ఆరోగ్యం పై ఓ కన్నేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

- నూనెలో బాగా వేయించిన వంటకాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. వీటికి బదులుగా ఉడికించినవి, తక్కువ నూనెతో లేదా అసలు నూనె లేకుండా కాల్చిన రొట్టెలు వంటివి తీసుకోవటం మేలు.
- కొవ్వు ఎక్కువగా గల పదార్ధాల కన్నా తక్కువ కొవ్వు పదార్ధాలను ఇష్టపడటం అలవాటు చేసుకోవాలి. వేపుళ్లకు బదులు ఆవిరి మీద ఉడికించిన కూరగాయలు తీసుకోవచ్చు. పైన బటర్, క్రీమ్‌తో అలంకరించిన తినుబండారాలకు దూరంగా ఉండాలి.
- కొవ్వు ఎక్కువగా ఉండే గొర్రె మాంసం వంటివి తింటే కొలెస్ట్రాల్ మోతాదు మరింత పెరిగే ప్రమాదముంది. కాబట్టి వాటికి బదులు చేపలు, చికెన్ వంటివి తీసుకుంటే మంచిది.
- కూరల్లో అదనంగా ఉప్పు వేసుకోవడం ఏమంత మంచి అలవాటు కాదు. దీంతో మరింత ఎక్కువ లాగించే అవకాశం ఉంటుంది కాబట్టి అసలు ఉప్పు గిన్నెను టేబుల్ మీద లేకుండా చూసుకోవడం మేలు.
- అలాగే ఆహారాన్ని బాగా నములుతూ నెమ్మదిగా తినాలి. దీంతో ఎక్కువెక్కువ తినకుండా చూసుకోవచ్చు.
- ఇక భోజనం ముగిశాక ఐస్‌క్రీం వంటివి కాకుండా తాజా పళ్ల ముక్కలను తినే అలవాటు చేసుకోవాలి.

**Cholesterol Level Chart**

| Blood Cholesterol Level Chart | Desirable | Borderline (high) | High Risk |
|---|---|---|---|
| Total Cholesterol | < 200 | 200-240 | > 240 |
| Tryglycerides | < 150 | 150-500 | > 500 |
| Low Density Cholesterol | < 130 | 130-160 | > 240 |
| High Density Cholesterol | > 50 | 50-35 | < 35 |

# మోతాదు మించిన ఔషధం


ప్ర : రెస్పిరేటరీ ఫెయిల్యూర్ అంటే ఏమిటి ? రెస్పిరేటరీ ఫెయిల్యూర్ కి కారణాలు ఏమిటి ?



డా॥ ప్రసన్నపూర్ణ
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం

జ : శరీరంలో ప్రాణవాయువు తగ్గి కార్బన్‌డయాక్సైడ్ ఎక్కువై శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగితే దానిని రెస్పిరేటరీ ఫెయిల్యూర్ అంటారు. ఈ సమస్యవలన రోగి పరిస్థితి విషమిస్తుంది. ఆయాసము, బాగా చెమటలు పట్టడం, నాడి వేగంగా కొట్టుకోవడం, ఊపిరి ఆడకపోవడం, శరీరము నీలంగా మారడం, అయోమయ పరిస్థితి ఉంటాయి.

**ఈ రెస్పిరేటరీ ఫెయిల్యూర్ కి కారణాలు ఊపిరితిత్తుల సంబంధితమైనవి :** ఉబ్బసము, ఎంఫసిమ, సిఒపిడి, న్యూమోనియా, న్యూమోథొరాక్స్, హీమోథొరాక్స్, సిస్టిక్ ఫైబ్రోసిస్, టి.బి. & ట్రామా మున్నగునవి.



**హార్ట్ సంబంధితమైనవి :** పల్మనరీ ఎడీమ, సెరిబ్రొ వ్యాస్కులార్ యాక్సిడెంట్, ఎరిత్మియాస్, కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ మొదలుగునవి.

**ఇతర సంబంధిత వ్యాధులు :** మెటబాలిక్ ఎసిడోసిస్‌లో, మార్ఫిన్ ఇంటాక్సికేషన్‌లో, మెదడువాపు జబ్బులలో, ప్రమాదాల వలన ఊపిరితిత్తుల వ్యాధులు మున్నగునవి.

# స్వీయ పరీక్షలు ముఖ్యమే


ప్ర : రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్) దాని లక్షణాలు, చికిత్స గురించి వివరిస్తారా ?



డా॥ ఎస్. లావణ్య
అసోసియేట్ ప్రొఫెసర్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం

జ : రొమ్ము క్యాన్సర్ (బ్రెస్ట్ క్యాన్సర్) స్త్రీలలో వచ్చే క్యాన్సర్‌లలో అతి సాధారణమైనవి, క్యాన్సరు వలన స్త్రీలలో కలిగే మరణాలలో మనం రెండవ స్థానంలో ఉన్నది. స్త్రీ జీవిత కాలంలో ఈ జబ్బు వచ్చే అవకాశాలు 1 నుంచి 9 వరకు ఉంటాయి. వీటి లక్షణాలు రొమ్ములో గడ్డ, చనుమొనల నుంచి ద్రవాలు స్రవించడం, వెనుదిరిగిన చనుమొనలు (సాధారణంగా బయటకు వచ్చినట్టు ఉండాలి), ఎర్రగా కందినట్టు ఉండే చనుమొనలు, రొమ్ములు పెద్దవిగా అయి ఉండడం లేదా కుంచించుకుపోయినట్టు ఉండడం, రొమ్ములు గట్టిపడడం, ఎముకలలో నొప్పి, నడుమునొప్పి.

**హాని కలిగించే అంశాలు :** కుటుంబ చరిత్ర, ముఖ్యంగా దగ్గరి బంధువులలో ఈ వ్యాధి ఉండడం, స్త్రీల వయసు పెరిగే కొద్దీ వ్యాధి వచ్చే అపాయం పెరుగుతూ పోతుంది. ముందుగా గర్భాశయ క్యాన్సర్ వచ్చిఉన్న చరిత్ర, ముందుగా రొమ్ములకు సంబంధించిన జబ్బులు వచ్చి ఉండడం, రొమ్ములలో అసాధారణ మార్పులు వచ్చి ఉండడం, జన్యు పరమైన లోపాలు లేదా మార్పులు, (అరుదైన మార్పులు), 50 సం॥లు దాటిన తరువాత బహిష్టులు ఆగిపోవడం (కొద్దిగా ఆలస్యంగా), పిల్లలు కలగకపోవడం, మద్యపానం, ఆహారంలో ఎక్కువగా కొవ్వు పదార్ధాలు తీసుకోవడం, పీచు పదార్ధాలు తక్కువగా తీసుకోవడం, ధూమపానం, అధిక బరువు, ముందుగా ఉన్న అండాశయ క్యాన్సరు, పెద్దపేగుల క్యాన్సరు మొదలగునవి,




**చికిత్స :** రొమ్ము క్యాన్సరు యొక్క చికిత్స ముఖ్యంగా మూడు అంశాల పై ఆధారపడి ఉంటుంది. చికిత్స తీసుకునే స్త్రీ బహిష్టులు ఎండిపోయే వయసుకు చేరుకొని ఉన్నదా, రొమ్ము క్యాన్సరు ఎంతమేరకు వ్యాపించి ఉన్నది, రొమ్ము క్యాన్సరు లోని కణాలు నమూనా (రకం), రొమ్ము క్యాన్సరు యొక్క వ్యాప్తి క్రింది విధంగా నిర్వచించబడుతాయి. రొమ్ములో ఏస్థానంలో ఏర్పడి ఉన్నది, క్యాన్సరు ఏ వంతున శోష గ్రంధులలోకి వ్యాపించి ఉన్నది, రొమ్ము లోపలి లోతుగా కండరాలలోనికి క్యాన్సరు వ్యాపించడం, మెదడు మరియు ఎముకలు మొ॥ ఇతర అవయవాలకు క్యాన్సరు వ్యాపించడం, రొమ్ము క్యాన్సరు కణాలలో కూడా రకాలు ఉండవచ్చు, త్వరితగతిన విభజన చెందే కణాలు, కొద్దిగా తక్కువ వేగంతో విభజన చెందే కణాలు. పైన చెప్పిన అంశాల ఆధారంగా వైద్యులు క్రింద చూపిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. రొమ్ములోని గడ్డను, దాని చుట్టూ ఉన్న కణజాలాన్ని తీసివేయడం, దీనితోపాటు వికిరణ చికిత్స ఇవ్వచ్చు, ఇవ్వకపోవచ్చు. పూర్తిగా రొమ్మును తొలగించడం, రొమ్మును (రెండు) వీటితోపాటు శోషరస గ్రంధులను కూడా తొలగించడం.

## నవంబర్ నెలలో నిర్వహించు ఉచిత వైద్య శిబిరాల వివరాలు

### సూపర్ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | డాక్టరు / విభాగం |
|---|---|---|
| 22/11/19 | నాయుడుపేట,నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | నెఫ్రాలజి, యూరాలజి |

### అవుట్ రిచ్ క్లినిక్స్

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | విభాగం | డాక్టరు/ స్థలము |
|---|---|---|---|
| 02/11/19 | ఆత్మకూరు,నెల్లూరుజిల్లా ఫోన్:7331170047 | నెఫ్రాలజి | డా॥ కె.ప్రవీణ్‌కుమార్ M.D. D.M (Nephrology) వెంకటేశ్వర ప్రజావైద్యశాల, సోమశిలరోడ్డు, ఆత్మకూరు. |
| 03/11/19 | నాయుడుపేట, నెల్లూరుజిల్లా ఫోన్:7331168823 | కార్డియాలజి | డా॥ ఎం.లక్ష్మీశ్రీనివాస్ కుమార్ M.D. D.M (Cardiology) లక్ష్మీరాం ప్రజా వైద్యశాల,కాళహస్తిరోడ్డు,నాయుడుపేట |
| 17/11/19 | ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడపజిల్లా ఫోన్:7331170047 | న్యూరాలజి | డా॥ ఎన్.ఎస్.సంపత్‌కుమార్ M.D. D.M (Neurology) రెయిన్‌బో డయాగ్నస్టిక్ సెంటర్, సూపర్‌మార్కెట్‌రోడ్డు |
| 27/11/19 | పీలేరు,చిత్తూరుజిల్లా ఫోన్:7331170046 | కార్డియాలజి విభాగం | డా॥ ఎస్.కె. రెడ్డిబాషా M.D. D.M (Cardiology) పీలేరు, చిత్తూరుజిల్లా. |

### మల్టీ స్పెషాలిటీ క్యాంపులు

| తేది | ప్రదేశం/సంప్రదించవలసిన ఫోన్ నెం. | | విభాగం |
|---|---|---|---|
| 09/11/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-1 | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 09/11/19 | నారాయణ మాతృసేవా వైద్యశిబిరం-2 | ఫోన్:7331170049 | కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల విభాగం |
| 13/11/19 | పంగిలి,కడపజిల్లా | ఫోన్:7331168824 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 14/11/19 | అయ్యవారిపాలెం,ప్రకాశంజిల్లా | ఫోన్:7331170053 | పల్మనాలజి,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 15/11/19 | కళత్తూర్, చిత్తూరుజిల్లా | ఫోన్:7331170048 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 20/11/19 | టి.పి కోట, చిత్తూరు జిల్లా | ఫోన్:7331170054 | జనరల్ మెడిసిన్,జనరల్‌సర్జరీ,ఈ.ఎన్.టి |
| 21/11/19 | కొండారెడ్డిపల్లె,ప్రకాశం జిల్లా | ఫోన్:7331170053 | జనరల్ మెడిసిన్,ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 21/11/19 | రాజుగుంట, వైఎస్ఆర్ కడప జిల్లా | ఫోన్:7331168825 | జనరల్ సర్జరీ, ఇ.ఎన్.టి., ఆర్థోపెడిక్స్ |
| 22/11/19 | అంజూరు,చిత్తూరు జిల్లా | ఫోన్:7331170048 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఆర్థోపెడిక్స్ |
| 27/11/19 | కొత్తనెల్లూరు, వైఎస్సార్‌కడపజిల్లా | ఫోన్:7331170047 | జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్స్,ఆప్తమాలజి |
| 28/11/19 | రఘునాధపురం,ప్రకాశం జిల్లా | ఫోన్:7331170053 | పల్మనాలజి, ఆప్తమాలజి,ఈ.ఎన్.టి |
| 29/11/19 | కాళంగి, చిత్తూరు జిల్లా | ఫోన్:7331170048 | జనరల్‌సర్జరీ,ఆర్థోపెడిక్స్,జనరల్ మెడిసిన్ |

## పాఠకులకు...

## వైద్యనిపుణులకు విజ్ఞప్తి...!

నారాయణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రచురింపబడుచున్న వైద్య నారాయణం ఆరోగ్య సమాచార స్రవంతి మాసపత్రికను ఆదరిస్తున్న పాఠక మహాశయులకు ధన్యవాదములు మా... మీ సమాచార స్రవంతి వృద్ధికి మీరందించే / తెలియజేసే సూచనలను సవినయంగా స్వీకరిస్తామని తెలుపుతూ... మీ సూచనలు సంక్షిప్తంగా దిగువ తెలిపిన ఫోన్ నెంబర్లకు స్వయంగా

- ఫోన్
- మెసేజ్
- వాట్సాప్
- ఈ-మెయిల్ ల

ద్వారా తెలియజేయగలరు

సి.హెచ్. భాస్కర్ రెడ్డి
అసోసియేట్ ఎడిటర్,
వైద్య నారాయణం
9490166200
cbhaskarreddy@narayanamedicalcollege.com

NAAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



ప్రఖ్యాతి గాంచిన ఇన్సూరెన్స్ కంపెనీలచే క్యాష్‌లెస్ సదుపాయం

నారాయణ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాళెం, నెల్లూరు.
Ph : 0861- 2317963, 64, 2324111

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు మరియు ఇతర పారామెడికల్ సిబ్బంది సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

హాస్పిటల్‌లోని విభాగాలు

సూపర్ స్పెషాలిటీలు
* గుండె సంబంధిత వ్యాధుల విభాగం
* గుండె శస్త్రచికిత్సల విభాగం
* మెదడు నరాల చికిత్సల విభాగం
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సల విభాగం
* కిడ్నీ వ్యాధుల విభాగం
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్సల విభాగం
* ఎండో క్రైనాలజి విభాగం
* ఉదరకోశ వ్యాధుల విభాగం
* ఉదరకోశ శస్త్రచికిత్సల విభాగం
* ప్లాస్టిక్ సర్జరి విభాగం
* నియోనెటాలజి విభాగం

స్పెషాలిటీలు
* జనరల్ మెడిసిన్ విభాగం
* జనరల్ సర్జరీ విభాగం
* కీళ్ళు, ఎముకల విభాగం
* యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేసుల విభాగం
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధుల విభాగం
* చిన్నపిల్లల వ్యాధుల విభాగం
* కంటి వ్యాధుల విభాగం
* శ్వాసకోశవ్యాధుల విభాగం
* చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
* చర్మవ్యాధుల విభాగం
* మానసిక వ్యాధుల విభాగం
* దంత వ్యాధుల విభాగం
* రేడియాలజి విభాగం
* అనస్థీషియా విభాగం

పడకలు : 1,580
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
అపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు (NABB గుర్తింపు పొందిన), 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

సంప్రదించవలసిన అధికారులు
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇంఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ వై.వి. ప్రభాకర్ (మెడికల్ అడ్మినిస్ట్రేటర్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)